క్లుప్తంగా

అంగర ఎస్సైగా అందే పరదేశి



కపిలేశ్వరపురం: అంగర ఎస్సైగా అందే పరదేశి నియమితులయ్యారు. ఆయన శుక్రవారం స్టేషన్లో బాధ్యతలను స్వీకరించారు. అమలాపురం తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన పరదేశి బదిలీపై అంగరకు వచ్చారు. ఇప్పటి వరకూ అంగరలో బాధ్యతలు నిర్వహించిన ఎస్సై జి.చంటి వీఆర్‌లో ఉన్నారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్సై పరదేశి తెలిపారు.

కందుల దుర్గేష్‌కు ఎమ్మెల్సీ తోట పరామర్శ



రాజమహేంద్రవరంలో దుర్గేష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ తోట

కపిలేశ్వరపురం: సతీ వియోగంతో బాధపడుతున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కందుల దుర్గేష్‌ను గురువారం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పరామర్శించారు. రాజమహేంద్రవరంలోని దుర్గేష్ ఇంటికి వెళ్లి ఆయన సతీమణి ఉషారాణికి నివాళులర్పించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

నేడు మండల సమావేశం

రాయవరం: స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో ఎంపీపీ నౌడు వెంకటరమణ అధ్యక్షతన శనివారం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో కొవ్వూరి నరేంద్రరెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొన్నాలన్నారు.

మద్యం మానేసిన ముగ్గురికి నజరానా



తాడిపల్లిలో మద్యం మానేసిన వ్యక్తికి బహుమతి అందిస్తున్న సర్పంచ్ రాజశ్రీ, ఎంపీటీసీ సతీష్

రామచంద్రపురం రూరల్: గత ఏడాది జనవరి 26వ తేదీన రామచంద్రపురం మండలం కాపవరం ఎంపీటీసీ రెడ్నం సతీష్ ఒక వినూత్న ప్రకటన చేశారు. ఏడాది పాటు మద్యం మానేసిన వారికి ఏటా రూ.5 వేలు బహుమతి ఇస్తానన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తన పరిధిలోని కాపవరం, తాడిపల్లి గ్రామాల్లో ఏడాదిగా మద్యం జోలికి పోని అమలాపురపు పనసరాముడు, పంతగడ సత్యనారాయణ, గీసాల సత్యనారాయణలకు ఆయా గ్రామాల సర్పంచుల చేతుల మీదుగా సొమ్ము అందజేశారు. వచ్చే ఏడాది పాటు మద్యం మానేసిన వారికి తరువాతి సంవత్సరం నుంచి రూ.10 వేలు బహుమతిగా ఇవ్వనున్నట్టు ఎంపీటీసీ రెడ్నం సతీష్ తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కంటి పరీక్షలు చేయించుకుని, అవసరమైన 50 మందికి కళ్లజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పిల్లి బాలసుబ్రహ్మణ్యం, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గ్రామస్తులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డికి ఉత్తమ సేవా పురస్కారం



అవార్డు అందుకుంటున్న సత్తి సుబ్బారెడ్డి

రామచంద్రపురం రూరల్: తోటపేటకు చెందిన శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ అధినేత సత్తి సుబ్బారెడ్డి 2022–23లో రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వం తరపున సరైన సమయంలో అత్యధికంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు చేసినందుకు ఉత్తమ సేవా అవార్డు లభించింది. తన కుమారుడు సత్తి సత్తిరెడ్డితో కలసి మంత్రి పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపుర్ అజయ్‌ల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్రపురం ఏరియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే ఈశ్వరరెడ్డి, కార్యదర్శి పేపకాయల పెదబాబు, మణికంఠ సత్యనారాయణరెడ్డి తదితరులు అభినందించారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

బిక్కవోలు: తొస్సిపూడి ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. శుక్రవారం వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు నల్లమిల్లి త్రినాథ్‌రెడ్డి తన సొంత ఖర్చులతో పెన్నులు సమకూర్చి వాటిని విద్యార్థులకు అందించారు. మాజీ సర్పంచి విస్సాకోటి సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కర్రి సుబ్బిరెడ్డి, దార్వంపూడి వెంకట కృష్ణారెడ్డి, బుచ్చియమ్మ గంగ అబ్బులు పాల్గొన్నారు.



గొల్లపాలెం జెడ్పీ హైస్కూల్‌లో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ భారతి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటసుబ్బారావు



జాతీయ జెండాను ఎగురవేస్తున్న రామచంద్రపురం ఆర్డీవో సుధాసాగర్



ప్రధాన తపాలా కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగుర వేసిన ఏఎస్‌పీ శ్రీధరన్



మండపేట మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతున్న చైర్మన్ పతివాడ

అత్యున్నత ప్రజాస్వామ్య దేశం మనది

- ఆర్డీవో సుధాసాగర్
- ఘనంగా గణతంత్ర వేడుకలు
- మువ్వన్నెల జెండా ఆవిష్కరణ
- మహనీయులకు ఘన నివాళులు

రామచంద్రపురం: విభిన్న వర్గాలు, భాషలు కలిగిన మన దేశంలో అందరికీ సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ నేతృత్వంలో రచించిన రాజ్యాంగంతో ప్రపంచంలోనే అత్యున్నత ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలిచిందని రామచంద్రపురం ఆర్డీవో ఎస్.సుధాసాగర్ అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సుధాసాగర్ జాతీయ జెండాను ఎగుర వేశారు. తొలుత మహాత్మా గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. వీఆర్వోలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ టి.శ్రీకాంత్‌రెడ్డి, చైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపాలిటీ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు. డీఎస్పీ టీఎస్ఆర్ ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టుల ప్రాంగణంలో..

స్థానిక కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జ్ కె.వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ భవనం వద్ద వైస్ ప్రెసిడెంట్ పలివెల సత్యనారాయణ పతాకావిష్కరణ చేశారు. కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

హెడ్ పోస్టాఫీసు వద్ద..

స్థానిక హెడ్‌పోస్టాఫీసు వద్ద అసిస్టెంట్ సూపరింటిండెంట్ కె.శ్రీధరన్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోస్టల్ ఇన్‌స్పెక్టర్ పి.లక్ష్మణ్‌కుమార్, హెడ్ పోస్టుమాస్టర్ కె.విఠల్‌నాథ్, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం సేవా సంస్థ నేతృత్వంలో..

స్థానిక బ్రాడీపేటలో అబ్దుల్ కలాం సేవా సమితి వారి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అడ్వైజరీ బోర్డు మెంబర్ కంచుమర్తి బాబూరావు, స్థానిక 15వ వార్డు కౌన్సిలర్ దేవి శ్రీనివాస్ పెంటపాటి, బర్ల శ్రీనివాస్, కమ్యూనిస్టు నాయకులు పెద్దిరెడ్డి రాము, గొర్రెల శ్రీనివాసు, కోటంశెట్టి చంద్రరావు, పోలిశెట్టి దుర్గారావు, జటా సంపత్ తదితరులు పాల్గొన్నారు. అబ్దుల్ కలాం సేవాదళ్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు స్వీట్స్ ,పెన్నులు బహూకరించారు.



వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్ తదితరులు

కృత్తివెంటిలో...

కృత్తి వెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.సోమశేఖరరావు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాడి వీర రాఘవరెడ్డి ఆవిష్కరించారు. అలాగే ఎన్‌సీసీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ లక్ష్మి, సీనియర్ అధ్యాపకులు రమణ తదితరులు చేతుల మీదుగా దాతలు ఇచ్చిన నగదు బహుమతులను విద్యార్థులకు అందజేశారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద

పట్టణంలోని వైఎస్‌ఆర్ సీపీ కార్యాలయం వద్ద పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, పట్టణ పార్టీ కన్వీనర్ గాధంశెట్టి శ్రీధర్, పార్టీ నేతల సత్తిశంకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఇంత సంతోషం, పార్టీ కౌన్సిలర్‌లు, నేతలు పాల్గొన్నారు.



రామచంద్రపురం తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వరరావు, సిబ్బంది

కాజులూరు మండలంలో..

కాజులూరు: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. గొల్లపాలెం జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం పి.సుశీలామణి జాతీయజెండాను ఆవిష్కరించగా ఎంపీపీ మాత భారతి, జెడ్పీటీసీ సభ్యుడు వనుం వెంకటసుబ్బారావు తదితరులు గౌరవ వందనం సమర్పించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఐ.రత్నరాజు, తహసీల్దారు కార్యాలయం వద్ద మండల తహసీల్దార్ బి సాయిసత్యనారాయణ, గొల్లపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎం. తులసీరామ్ మువ్వన్నెల జెండాను ఎగురవేసి, గౌరవ వందనం చేశారు.

ప్రతి పౌరుడు బాధ్యతతో మెలగాలి

కపిలేశ్వరపురం (మండపేట): గణతంత్ర భారతదేశంలో ప్రతిపౌరుడు బాధ్యతతో మెలగాలని మండపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోనూ, పట్టణంలోని పలు వార్డుల్లోనూ, ఎస్ఎస్‌వీ ఉన్నత పాఠశాలల్లోనూ ప్రత్యేక కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజుబాబు, మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్, షేక్ అండ్ షేక్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆలీఖాన్‌బాబా, కౌన్సిలర్లు మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఐదం రాజు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు మహనీయులకు నివాళులర్పించారు. పలు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు, అధికారులు హాజరయ్యారు.

కపిలేశ్వరపురంలో...

మండలంలోని కపిలేశ్వరపురం, తాతపూడి, అంగర, వెదురుమూడి, పడమర ఖండ్రిక, వెదురుమూడి, వల్లూరు, నేలటూరు, నిడసనమెట్ట, వడ్లమూరు, అచ్యుతాపురం, నల్లూరు, కాలేరు, టేకి తదితర గ్రామాల్లో త్రివర్ణ పతాకాలను ఎగురువేశారు. దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలు మరవద్దు

రాయవరం: మహనీయుల త్యాగాలను మరువరాదని రాయవరం ఎంపీపీ నౌడు వెంకటరమణ పిలుపునిచ్చారు. మండలంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో కొవ్వూరి నరేంద్రరెడ్డి పతాకావిష్కరణ చేయగా, ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, ఎంపీపీ వెంకటరమణలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పీఆర్ డీఈఈ రామనారాయణ, హౌసింగ్ ఏఈ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, ఎంఈవో పి.రామలక్ష్మణ మూర్తి, ఎంపీడీవో కార్యాలయ ఏవో డి.శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మల్లేశ్వరరావు, వరప్రసాద్, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పసలపూడి కర్రి సుబ్బారెడ్డి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం కోరుమిల్లి వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ సబ్ కలెక్టర్ పీఎస్‌ఏ రమాదేవి పాఠశాలకు కంప్యూటర్ సిస్టమ్, ప్రింటర్‌ను బహూకరించారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రగతి రామారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ కడలి పద్మావతి, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ చింతా రామ్మోహన్‌రెడ్డి, విద్యాదాత చైతన్య రాజబాబు, వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు చింతా సుబ్బారెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి, డీఆర్‌సీ రెడ్డి తదితరులు రిటైర్డ్ సబ్‌కలెక్టర్ రమాదేవిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా సుబ్బారెడ్డి, సర్పంచ్ కడలి పద్మావతి, స్థానిక నేతలు నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, నల్లమిల్లి వెంకన్నబాబు, సుధాకరరెడ్డి, మల్లిడి రఘురెడ్డి, గంగిబాబు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఏరియా హాస్పిటల్‌లో..

రామచంద్రపురం: పట్టణ ఏరియా హాస్పిటల్‌లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. సూపరింటిండెంట్ డాక్టర్ వీరభద్రుడు అధ్యక్షతన జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తొగరు మూర్తి హాజరై మాట్లాడారు. అనంతరం మెరుగైన వైద్య సేవలు అందించిన డాక్టర్ కళ్యాణ్ బాబుకు, సిబ్బందికి సర్టిఫికెట్లు, షీల్డ్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ వైద్యులు ప్రవీణ్, అశోక్, సౌజన్య, చక్రపాణి, ప్రసాద్, లోకనాథ్, సుశీల, ప్రసన్నకుమారి, మోహన్, మల్లేశ్వరి జయప్రద, సీనియర్ అసిస్టెంట్ వరప్రసాద్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం రూరల్: మండలంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. జాతిపితా మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎన్.కీర్తి స్పందన జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబటి భవాని, ఎంపీటీసీ పంపన ఏడుకొండలు, ఎంఈఓ మానుపూడి శ్రీనివాస్, ఈఓపీఆర్డీ ఎన్. షెలత్ రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మైలా వెంకటేశ్వరరావు జెండా వందనం చేశారు. డిప్యూటీ తహసీల్దార్‌లు జి.శ్రీనివాస్, కె.మహాలక్ష్మి నాయుడు, వీఆర్‌ఓలు, సిబ్బంది పాల్గొన్నారు. ద్రాక్షారామ పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై జి. సురేంద్ర జాతీయ జెండా ఎగురవేశారు. మండలంలోని సర్పంచులు ఆయా గ్రామ సచివాలయాల వద్ద జెండా వందనం చేశారు.



కపిలేశ్వరపురంలో మహనీయులకు నివాళులు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు



పసలపూడి హైస్కూల్‌కు కంప్యూటర్, ప్రింటర్ బహూకరిస్తున్న రిటైర్డ్ సబ్ కలెక్టర్ రమాదేవి



మండపేట ఎంపీడీఓ కార్యాలయంలో మహనీయులకు నివాళులు అర్పిస్తున్న ఎంపీడీఓ రాజు



అంగర పీహెచ్‌సీలో మాట్లాడుతున్న వైద్యాధికారి రత్నకుమారి



సర్టిఫికెట్లు, షీల్డ్ అందిస్తున్న మూర్తి, డాక్టర్ వీరభద్రుడు

ఉత్తమ సేవా పురస్కారాలు



జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సుబ్రహ్మణ్యం, డీటీ రామ్‌ప్రసాద్, తహసీల్దార్ రాజేశ్వరరావు, రాయవరం ఎంపీడీవో నరేంద్రరెడ్డి, డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్, ద్రాక్షారామ ఏఎస్సై దుర్గాబాయి, ఏపీఈపీడీసీఎల్ ఏఈ వెంకటరమణ (కుడి నుంచి ఎడమకు)

కపిలేశ్వరపురం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన వారిని ప్రభుత్వం గుర్తించి పురస్కారాలు అందించింది. మండలంలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ శాఖలో టెక్నికల్ అసిస్టెంట్‌గా సేవలందిస్తున్న వి.సుబ్రహ్మణ్యం అమలాపురంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా శుక్రవారం సేవా పురస్కారాన్ని అందుకున్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ పి.శ్రీరామ్‌ప్రసాద్ కూడా సేవా పురస్కారాన్ని అందుకున్నారు.

మండపేటలో....

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట ఎంపీడీఓ ఐదం రాజు ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. ఆయనతో పాటు పలు ప్రభుత్వ శాఖలకు చెందిన మరో 12 మంది ఉద్యోగులు సేవా పురస్కారాలకు ఎంపికయ్యారు. వారంతా అమలాపురంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతులు మీదుగా పురస్కారాలను అందుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఏఓ వీఎన్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ ఎస్‌వీవీఎంపీ గోపాల్, ఏడిద, వెలగతోడు, ఇప్పనపాడు, వెలగతోడు పంచాయతీల కార్యదర్శులు యు.వీర్రాజు, వీవీకే రాజు, ఎస్‌వీ సుబ్బారావు, జి.రాజు, ఇప్పనపాడు–2 సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ఎ.శ్రీనివాస్, ద్వారపూడి–3 సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ ఎస్. హమీద్, కేశవరం–1, అర్తమూరు–2 సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కె.అనురాధ, పి.రాజీవ్, ద్వారపూడి–3, తాపేశ్వరం–2 మహిళా పోలీసులు ఇ.హెప్సిబా మెటిల్డా, పి.రామలక్ష్మి పురస్కారాలను అందుకున్నారు. మండపేట తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ పీఏ మెహర్‌బాబా, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఎ.సందీప్‌కుమార్ శుక్రవారం ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు.



జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎంపీడీఓ, ఉద్యోగులు

ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఎంపీడీవో, తహసీల్దారు

రాయవరం: రాయవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కొవ్వూరి నరేంద్రరెడ్డి, తహసీల్దారు కేజే ప్రకాష్‌బాబు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనూరాధ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అలాగే తహసీల్దారు కేజే ప్రకాష్‌బాబు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. లొల్ల గ్రేడ్–6 సచివాలయ కార్యదర్శి గరగ రామకృష్ణ కూడా అవార్డు అందుకున్నారు.

రామచంద్రపురం రూరల్‌లో...

రామచంద్రపురం రూరల్: భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పలువురు జిల్లా మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ, కలెక్టర్ హిమాన్షు శుక్లాల చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. రామచంద్రపురం డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్, రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి, ద్రాక్షారామ మహిళా ఏఎస్సై ఎస్.దుర్గాభాయి, రామచంద్రపురం మండల తహసీల్దార్ మైలా వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ గన్నవరపు శ్రీనివాస్, ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ ఎం.నిఖిత నీలిమ, ఆర్డీఓ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ బి.వెంకట భాస్కర్, రామచంద్రపురం హౌసింగ్ డిప్యూటీ ఈఈ కె.మల్లికార్జున్, వెంకటాయపాలెం గ్రామ వ్యవసాయ సహాయకురాలు పంపన రేవతి, వేగాయమ్మపేట ఇంజినీరింగ్ అసిస్టెంట్ ముమ్మిడివరపు సాయిప్రతీక్, రామచంద్రపురం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.నాగమణి, ఏపీఈపీడీసీఎల్ రామచంద్రపురం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.సత్య, కమర్షియల్ టాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ కేవీ కృష్ణప్రసాద్, రామచంద్రపురం అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ జేఎల్ సుభాషిణి, ఏపీఎస్‌డబ్ల్యూర్ ఈఐఎస్ ద్రాక్షారామ సూపరింటిండెంట్ బి.రాజశేఖర్, రామచంద్రపురం రూరల్ లైన్‌మెన్ కె.రామకృష్ణ, రామచంద్రపురం ఆరోగ్యమిత్ర అన్యం వీరన్న, ద్రాక్షారామ జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు, జిల్లా సైన్స్ అధికారి గిరజాల వెంకట సత్య సుబ్రహ్మణ్యం, ఏడీఏ ఎస్.జయరామలక్ష్మి, జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీడీ సత్యనారాయణ, ఏపీఓ జి.అరుణకుమారి, ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ జి.సుధాకర ప్రసాద్ అవార్డులు అందుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పిల్లి సూర్యప్రకాశ్

విజయమే ధ్యేయంగా కృషి చేద్దాం

నియోజకవర్గ కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్

కాజులూరు: కార్యకర్తల కృషితోనే పార్టీలు బలోపేతమవుతాయని, వైఎస్సార్ సీపీ విజయానికి పని చేద్దామని ఆ పార్టీ రామచంద్రపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. శుక్రవారం గొల్లపాలెం వాటర్‌ట్యాంక్ ఆవరణలో వైఎస్సార్ సీపీ మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ముఖ్యమంత్రి జగనన్న నిలబెట్టుకున్నారన్నారు. ప్రజలకు మేలు చేసే నాయకుడు గురించే ప్రజలు ఆలోచించాలని, అన్ని పథకాలు అమలు చేస్తున్న జగనన్నకు అండగా ఉండాలని కోరారు. రానున్న ఎన్నికలలో జగనన్న మరోసారి ముఖ్యమంత్రి అయ్యేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని 26 గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

ఆడుదాం ఆంధ్రా క్రికెట్ ఫైనల్ విజేత తోటపేట



క్రికెట్ విజేత తోటపేట జట్టుతో ప్రజాప్రతినిధులు

రామచంద్రపురం రూరల్: ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల్లో భాగంగా శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో కాజులూరు జట్టు మీద రామచంద్రపురం మండల జట్టు విజయం సాధించింది. ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, కాజులూరు జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు, రామచంద్రపురం ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, ఎంపీటీసీలు తుమ్మూరి సుబ్బలక్ష్మి, అల్లం నాగసంధ్య, సర్పంచులు కొత్తపల్లి అరుణ, టేకుమూడి సుజాత, యల్లమిల్లి సతీష్‌కుమారి, నాయకులు మాగాపు అమ్మిరాజు, డేగల వెంకటరమణ తదితరులు వీక్షించి విజేతలను అభినందించారు.